# ఆ 'కలి కాలం'!

రఘువీర్




పతాకసన్నివేశం

గది నిండా అదో రకం వాసన. బయట కుండపోతగా వాన. పెనుగాలి చెట్లను సైతం పెకలించేస్తోంది. అడాల్ఫ్ హిట్లర్ రాసిన 'మెయిన్ కాంఫ్' పుస్తకాన్ని పక్కన పారేసి పైకి లేచాడు రాజేశ్. కిటికీ తెరవగానే గూబ అదిరిపోయేలా కొట్టింది జల్లు!

రాజేశ్‌కు ఆకలేస్తోంది. రెండు రోజులుగా ఒకటే ఆకలి!

మామూలు ఆకలి కాదది. జనాన్ని విరుచుకుతినాలి. ప్రపంచం ముఖం మీది నవ్వును చెరిపెయ్యాలి. ప్రేమవృత్తంలో తిరుగుతున్న ప్రజల గుండెలపై ద్వేషజ్వాల రగిలించాలి. అసలు ప్రేమ అనే మాటనే నిషేధించాలి. అప్పుడు మాత్రమే తీరుతుంది ఆకలి! ఓ ఆటలా వేటాడివేటాడి వెధవజనాన్ని చంపాలి! అప్పుడు మాత్రమే దాహం తీరుతుంది!

రకరకాల బ్లేళ్లు, చాకులు, ఆసిడ్‌లు, వైర్లు పొందిగ్గా సర్ది, బ్యాగ్‌ను సర్రున మూసేసి పైకి లేచాడు రాజేశ్. అవన్నీ అతడి 'ఆట' వస్తువులు. 'డెత్

కిట్‌ను భుజాన తగిలించుకుంటూ ఎగాన్ షీలీ వేసిన 'డెడ్‌మదర్' పెయింటింగ్ వైపొకసారి దయనీయంగా చూసి, ప్రపంచం అనే ప్లేగ్రవుండ్‌లోకి అడుగుపెట్టాడు, తన ఆట మొదలుపెట్టడానికి...

000

స్కూలొదిలేశారు. తూనీగల వరదలా కిల్టన్ సఫైర్ రోడ్ మీద పిల్లలు ప్రవహిస్తున్నారు. వేలాది రూపాల్లో దేవుడు దిగొచ్చినట్టుంది అక్కడ.

"రాణీ, నా చేయి పట్టుకో. నిన్నటిలా రలాయించావంటే మమ్మీకి చెప్పేస్తానంతే!" హెచ్చరించాడు కాశీ.

మొహాన్ని వికారంగా పెట్టి వాడిని వెక్కిరిస్తూ ఠక్కున చెయ్యి వదలించుకుని దూసుకుపోయిందా అల్లరిపిల్ల. క్రితం రోజు కురిసిన వర్షపునీరు ఓ చోట మడుగులా నిలిచివుంది. సరిగ్గా అందులోకి దూకేసింది. తోటిపిల్లలు ఆ అపూర్వదృశ్యం చూడనేచూశారు. టకాటకా ఆ పిల్లతోపాటు వాళ్లూ దూకేశారు. మడుగంతా అల్లరిపిల్లలతో నిండిపోయింది.

"ఏయ్, రాణీ, వస్తావా, రావా?" బెదిరించాడు కాశీ. రాణికన్నా పెద్దాడు వాడు.

"పోరా, చెప్పుకో!" మళ్లీ వెక్కిరించిందా పిల్ల.

కాశీకి ఒళ్లు మండిపోయింది. "రాణీ, క్విక్, వస్తావా, రావా?" అరిచాడు వాడు.

రెండు చేతుల్నీ దోసెల్లా చేసి బురదనీళ్లు తీసి వాడిమీద చిమ్మింది. పిల్లలందరూ గొల్లుమన్నారు. "కాశీగాడికి మా మంచిపనైంది. లేకపోతే వాడు రాడా మడుగులోకి!" రాణి నాయకత్వంలో పిల్లలంతా కాశీమీద నీళ్లు చిమ్మసాగారు.

వాడిక్కూడా మనసు లాగింది తానూ దూకేద్దామని. దూకితే తన పెద్దరికం ఏముంది? "నీ సంగతి చెప్తా చూడు!" అంటూ ఉక్రోశంతో వెళ్లిపోయాడు.

వాడలా వెళ్లిపోతుంటే వెనకాల పిల్లలంతా "షేమ్ షేమ్ కాశీ!" అంటూ నానాగొడవా మొదలుపెట్టారు. నవ్వులూ, కేరింతలతో దద్దరిల్లిపోతున్న ఆ ప్రాంతంలోకి వచ్చగడ్డిలోకి పసరికపాములా ప్రవేశించాడు రాజేశ్.

'వీళ్లందరికీ ఇంత నవ్వెక్కడి నుంచి వచ్చింది? వీళ్ల ముఖాల్లో ఇంత నిశ్చింత ఎలా వచ్చింది? నాన్న గారం, అమ్మ ఒడీ మరిగి మరీ రెచ్చిపోతున్నారు. చూపిస్తాను, వీళ్లకి నరకం ఎలావుంటుందో చూపిస్తాను!' చెక్కు తీసిన బీట్‌రూట్‌లా తయారైంది రాజేశ్ ముఖం. ఎగశ్వాస ముంచుకొస్తుండగా తన ఆటవస్తువుల కిట్ ఓ చెట్టు పక్కన పెట్టి తన ఆహారం కోసం వల విసరసాగాడు ఆ... క... లి... గా..!

000

లక్షద్వీప్‌లోని కిల్టన్ దీవిలో సూర్యుడు నెమ్మదిగా రక్తంముద్దలా మారి సముద్రంలోకి జాలిగా జారిపోయాడు.

"చీకటి పడుతోంది. పిల్లలేంటి ఇంకా రాలేదు?" అప్పటికి పదోసారి అనుకుంది మాధవి.

కిర్రుమని తెరుచుకుంది గేటు. ఆశగా బయటికి గెంతింది. కృష్ణ నవ్వుతూ లోపలికొస్తున్నాడు.

"పిల్లలింకా రాలేదండీ!"

"వస్తారులే... ఏ ఫ్రెండ్స్ ఇంటికో వెళ్లుంటారు."

"ఇంతసేపటిదాకానా?"

"ఏదో పిల్లలు లెద్దూ!"

"ఓ సారెళ్లి చూసి రాకూడదూ?"

"మొగుడనేవాడు క్యాంపుకెళ్లి నాల్రోజులకి ఇంటికొస్తే ఏం ఆతిథ్యం, ఏం ఆతిథ్యం?" అల్లరిగా అరిచాడు కృష్ణ.

"జోకులు కాదు, ముందెళ్లి పిల్లల్ని వెతకండి!" మాధవి గొంతులో ఆదుర్దా ధ్వనిస్తోంది.

'ఏమై వుంటారు?' కృష్ణ ఆలోచనలో పడ్డట్టు కనిపించాడు. "అవునుగానీ, మధూ, ఇవాళా, నిన్నా రాజుగాడు వచ్చాడా మనింటికి?" అడిగాడు.

ఆ సమయంలో పరమఅసందర్భమైన ప్రశ్న వేసిన భర్త వైపు చిరాగ్గా చూసింది మాధవి. కొన్ని ప్రశ్నలేయడానికి సమయం, సందర్భం వుండకపోవచ్చు. అలా ప్రశ్నించడానికి కారణం అనుమానం కావచ్చు. ఇంతకీ అతడి అనుమానం ఎవరిమీద?

**ప్రారంభం**

కృష్ణను చూడగానే రాణి ముఖం చేటంతైంది. "కమాన్ బేబీ! క్విక్!" అంటూ వంగి కుడిచేతి వైపు తలుపు తీశాడు.

కాశీ బుంగమూతి పెట్టాడు. "నువ్వూ రా నాయనా!" అంటూ నవ్వుతూ పిలిచాడు.

ఆ వేళప్పుడు డాడీ రావడం వాళ్లకి ఆశ్చర్యంగా వుంది. "మరే, డాడీ..." అంటూ రాణి అల్లరిని తండ్రికి ఏకరువు పెట్టసాగాడు కాశీ.

నవ్వుతూ పిల్లలు చెప్పే కబుర్లు వింటున్నాడు కృష్ణ. "బడి వదిలిన తర్వాత ఇదన్నమాట మీరు చేస్తున్న నిర్వాకం?" మురిపెంగా తిట్టాడు పిల్లల్ని. కారు ఇంటి వైపుగా కాక థెరిస్సా స్ట్రీట్ వేపు మళ్లింది.

000

రాత్రి ఒంటి గంట దాటింది.

మాధురి మొహంలో జీవం పోయింది.

కృష్ణ కాళ్లీడ్చుకుంటూ ఇల్లు చేరాడు. అతని వాలకమే చెబుతోంది పిల్లలు దొరకలేదని. అప్పటివరకూ ఉగ్గపట్టుకున్న శోకం భళ్లున పారలింది. మాధురిని అదుపు చేయటం అక్కడున్న ఎవరివల్లా కావడం లేదు.

## హృతిక్‌తో ప్రీతి రెండోచిత్రం



ప్రెట్టీ ప్రీతిజింటాకు రెండోసారి కూడా హృతిక్‌తో నటించే అవకాశం వచ్చింది. తొలిచిత్రం 'మిషన్ కశ్మీర్'. చూడబోతే రోషన్లకు ప్రీతి 'పెట్' నటి అయినట్టుందే అని అంతా అనుకుంటున్నారు. రాకేశ్‌రోషన్ నిర్మిస్తున్న కొత్తచిత్రం 'కోయీ మిల్‌గయా'లో హృతిక్ సరసన ప్రీతిని తీసుకున్నారు. చిత్రం పేరు చూస్తే ప్రేమకథలాగే వుంది కానీ ప్రీతి మాత్రం ఏమీ చెప్పటం లేదు చిత్రాన్ని గురించి. పేరుకూడా సరిగ్గా సరిపోయినట్లుందనుకుంటున్నారు బాలీవుడ్ జనం. అంటే 'ఒకరు దొరికారు' అని అర్థం. ఇప్పుడు, ఇంతకాలానికి రోషన్లకు హృతిక్ పక్కన నటించేందుకు తగిన జోడీ దొరికిందని భావిస్తున్నట్లున్నారు అని. బావుంది, దొరికితే మంచిదేగా, మళ్లీ మళ్లీ వెతుక్కోకుండా!

ఎస్.

## కరీన, బాబీల గొడవ!

ఇప్పుడు బాలీవుడ్ టాప్‌హీరోయిన్ కరీన, బాబీదేవల్ 'అజీనబీ'లో చేస్తున్నారు. ఇందులోని ఇంకో జంట అక్షయ్‌కుమార్, బిపాశాబసు. స్విట్జర్లాండులో షూటింగులు ప్రారంభమైనప్పుడు బాబీ, తన భార్య తాన్యాతోనూ, కరీన తల్లి బబితతోనూ వెళ్లారు. ఏ కారణం చేతనో కరీన, బిపాశల మధ్యా గొడవలూ, అపార్థాలూ మొదలయ్యాయి. బిపాశకు డ్రెస్‌ల విషయంలో సాయం కావలసివస్తే, కరీన డ్రెస్ డిజైనర్ విక్రమ్ సాయపడ్డాట్ట. అది వినగానే కరీన ఇంతెత్తుకు లేచి మండిపడిందిట. తక్షణం అతన్ని గదీ ఖాళీ చేసేసి దేశం వదిలి వెళ్లిపొమ్మందట కరీన. ఎందుకంటే అతన్ని తనకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్నందనిట. అక్షయ్, బాబీ అతన్ని ఎలాగో పంపించారు. కరీనకు అక్షయ్ అన్నా కూడా పడదు. అతనితో బాబీ చేతులు కలపడంతో ఆమె ఇంకా మండిపడింది. అదెంత దూరం వెళ్లిందీ అంటే బిపాశతోపాటు బాబీనీ, అతని భార్యనూ ఎగతాళి చేసిందిట. దాంతో కోపగించిన బాబీ బబితకు చెప్పినా ఆమె గీకు తోచింది చేసుకోమందిట. కరీన పెద్ద నటి కనుక దర్శకనిర్మాతలూ ఆమెను వ్యతిరేకించలేకపోయారట. చిన్నపిల్లల్లా ప్రవర్తించడం, అటుపైన క్షమాపణలు చెప్పుకోవడంఇలాంటివేమైనా బాగుంటాయా బేబో, ఎంత పెద్దనటివైనా?

ఎన్.



"కంట్రోల్ యువర్‌సెల్ఫ్ మధూ! అన్ని పోలీస్‌స్టేషన్లనూ ఎలర్ట్ చేశాను. ఎటో తప్పిపోయుంటారు. దొరుకుతారులే" అంటూ ఆమెను ఊరడించ యత్నిస్తున్నాడతను. ఎప్పుడూ జోవియల్‌గా వుండే కృష్ణ అప్పుడప్పుడూ ప్రాక్టికల్ జోక్స్ కూడా వేస్తుంటాడు.

ఏదో ఆశ దీపంలా వెలగగా, "నిజమేనా?" అంటూ ప్రశ్నించింది మాధవి.

అతని మొహంలో గాంభీర్యం చూసి మళ్లీ రెట్టించలేదామె.

"ప్లీజ్, ఊరుకో. దేవుడున్నాడు. మన పిల్లలు మనకు దొరుకుతారు" అనునయించాడు అతడు.

000

రాణీ, కాశీల ఫోటోలు చూసిన క్రయిం బ్రాంచ్ డీఎస్పీ తెగ ముచ్చట పడిపోయాడు. వీళ్లనెత్తుకుపోయినవాడు దొరికితే ముక్కలుగా నరికేద్దామన్నంత కోపం వచ్చింది, పిల్లల్లేని ఆ పోలీసాయనకి. "డోంట్ వర్రీ! లక్షద్వీప్ ఆరుదీవుల్లో ఎక్కడున్నా, మీ పిల్లల్ని వెతికితెస్తాను. వర్రీ కాకండి" అంటూ కృష్ణనూ, మాధవినీ ఓదార్చాడాయన. రోజులు గడిచిపోయినా, పిల్లల ఆచూకీ దొరకలేదు.

000

రాణీ, కాశీల తరహాలోనే మరో ఆరుగురు మాయమైపోయారు, వారం రోజుల వ్యవధిలో. క్రయిం బ్రాంచి డీఎస్పీకి తల తిరిగిపోయింది. ఎటు చూసినా ఐదు చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం దాటని దీవుల సమాహారం లక్షద్వీప్. అప్పటికే ఎయిర్‌పోర్ట్, నావల్‌బేస్‌లన్నీ పోలీసులతో నింపేశాడు. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా పిల్లలెలా మాయమవుతున్నారు? ఏమవుతున్నారు? ఎవరికీ ఏం అర్థం కావడం లేదు. ఎయిర్‌పోర్ట్, నావల్ బేస్‌లతోపాటు కిల్టన్, అమెని, మినికాయ్, బిట్రా ద్వీపాల చివర్లలో గల చిన్నసైజు అడవుల్లో కూడా వెతుకులాట సాగించివుంటే కొందరు పిల్లలైనా దక్కివుండేవారు. అసలా ఊహే రాలేదు ఆయనకు.

డైనింగ్ టేబుల్ మీద చేతులాన్చుకుని మౌనంగా వెలుగుతున్న కొవ్వొత్తికేసి చూస్తోంది మాధవి.

"సిస్టర్, కంగారుపడకండి. పిల్లలు ఏమీ అయిపోరు!" అంటూ రాజు ధైర్యం చెబుతున్నాడు. వాళ్లిద్దరికీ అభిముఖంగా వున్న కృష్ణ పిల్లల ఫోటోలను చేతపట్టుకుని దీక్షగా చూస్తున్నాడు. వెలుగు అతడి ముఖం మీద పడకపోవడంతో అతడి భావాలేమిటో ఎవరికీ తెలియడం లేదు. వెలుగులోకి రానంతవరకూ నిజం అబద్ధం అయినట్టే, కృష్ణ మాత్రం మనసులో ఇలా అనుకున్నాడు... "నా అనుమానం నిజమే!"

000

"సార్, దీసీజ్ రామ్‌గౌడ్ క్రయిం బ్రాంచ్ ఎస్.ఐ. ఓవర్."

వైర్లెస్ ఆక్టివ్ కావడంతో డీఎస్పీ ఎలర్ట్ అయి "ఎస్ ప్లీజ్, చెప్పండి" అన్నాడు.

"సార్, ఆగట్టి చెక్‌పోస్టుకు ఇవతలున్న బీచ్ దగ్గరి సరుగుడుతోటలో రెండు శవాలు కనిపించాయి" చెప్పాడు రామ్‌గౌడ్.

డీఎస్పీ మనసు కీడు శంకించింది. ఫ్రీక్వెన్సీ డైవర్ట్ చేసి హెడ్‌క్వార్టర్స్‌కి మెసేజ్ పంపి, జీపాదిలేసి మోటార్‌బోట్‌లో పోలీసు బలగాలతో ఆగట్టి బయలుదేరాడాయన.

రామ్‌గౌడ్ ఇచ్చింది ప్రాథమికసమాచారం మాత్రమే. పోలీసుల అన్వేషణలో దరిదాపు ఆరు శవాలు దొరికాయి.

కాళ్లు మాత్రం పైకి కనబడుతున్నాయి. మొండాలు భూమిలోనే వున్నాయి. తవ్వి తీసిన పోలీసులు ఖంగు తిన్నారు. అన్నీ పిల్లల శవాలే! కొన్నిటికి తలలు లేవు.

"సో, కిడ్నాప్‌కి గురైన పిల్లలనందరినీ ఎవడో చంపేశాడు. దారుణాతిదారుణంగా చంపి పాతేశాడు. వెతకండి! ఏ చిన్న ఆధారాన్నీ వదలొద్దు!" డీఎస్పీ కంఠం ఖంగుమంది!

పోస్టుమార్టంకు శవాలను తరలించారు. శవాలను వైట్ షీట్లలో చుట్టి ఆంబులెన్స్ ఎక్కిస్తుండగా ఒక చిన్నపిల్ల శవం చేతిలో ఇరుక్కున్న కాలర్ పిన్ను సూర్యకిరణం తగిలి తళుక్కుమంది! 'డి.కె.' అనే అక్షరం, దానిమీద గోల్డ్ కోటెడ్ బ్లాక్ బ్యాక్‌గ్రవుండూ మెరిశాయి.

డీఎస్పీ దాన్ని జాగ్రత్తగా భద్రపరిచాడు. అవే అక్షరాలు తానెక్కడో చూశాడు. ఎక్కడ? ఎవరి కాలర్ మీద?

000

"ఈ కాలర్ పిన్ నాదే!" ఆందోళనగా అన్నాడు కృష్ణ. "మా అమ్మాయికి నేనే ఇచ్చాను. అంటే నా కూతురు కూడా..." బావురుమన్నాడతను.

మాధవి కూడా ఆ పిన్నును గుర్తుపట్టింది. దాన్ని పిల్లలు ముట్టుకుంటేనే గయ్యిన ఇంతెత్తు లేచే కృష్ణ ఆ పిన్‌ను తానే ఇచ్చాడని చెబుతుంటే విస్తుపోయిందామె.

డీఎస్పీ ఆమె ముఖంలోని భావాలను

గమనించాడు. ఆ తర్వాత మాధవిని పోలీసులు ఏకాంతంగా ప్రశ్నించారు. ఆ ఇంటరాగేషన్‌లో ఆమె చెప్పిన వివరాలు అనేక అనుమానాలకు దారితీశాయి. మొత్తంమీద వారం రోజుల్లో పిల్లల హంతకుణ్ని పట్టేశారు పోలీసులు.

000

కన్నపిల్లలన్న మమకారం లేకుండా దారుణంగా వాళ్లను చంపి పారేసిన తండ్రి కృష్ణను చూడటానికి జనం ఎగబడ్డారు. పెద్దమనిషిగా చెలామణి అయిన అతడి అసలు రూపం తెలిసి ప్రపంచం విస్తుపోయింది.

కోర్టులో మాత్రం అతడొక్కటే అన్నాడు-"ప్రేమ చాటున ప్రపంచంలో జరుగుతున్న కాలుష్యాన్ని కడిగేయటానికే నేను హత్యలు చేశాను. ఒకవేళ పారిపోయే ఛాన్సొస్తే ఇంకా చేస్తాను!"

**అసలు కథ**

దారుణమైన నిరాదరణతో బాల్యాన్ని రోడ్డుమీద పారేసుకున్నాడు దయాకృష్ణ. అతడి తల్లి ఓ వేశ్య. ఊహ వచ్చేవరకూ తల్లి దగ్గరకొచ్చే విటులకు అతడో బంటు. ఊహ తెలిసిన తర్వాత తల్లినీ, ఓ విటుణ్నీ చంపేసి పారిపోయాడు. ఓ క్రయిస్తవ ఫాదరీ ఆదరణ అదృష్టవశాత్తు లభించి చదువుకున్నాడు. చిన్ననాటి గాయాలు అతన్ని ఒక స్కిజోఫ్రైన్ పర్సనాలిటీగా, పేరనాయిడ్‌గా తయారుచేశాయి. కాలం తెచ్చిన మార్పుల జడిలో కాస్తంత ఈ ధోరణులు వెనకబడ్డాయి. నెమ్మదిగా ఓ మల్టీనేషన్ కంపెనీలో సేల్స్‌సైడ్ నుంచి ఉద్యోగం సంపాదించాడు. మాధవిని పెళ్లాడాడు.

మళ్లీ అతనికి తీరిక లభించింది. తన ప్రాణమిత్రుడూ, సహోద్యోగీ రాజు, తాను ఊళ్లో లేనప్పుడు తన భార్యతో అక్రమసంబంధం పెట్టుకున్నాడని అతనికి ప్రబలమైన అనుమానం. రాజు వచ్చినప్పుడల్లా రాణిని అతడితో పోల్చి చూసేవాడు. ప్రపంచం మీదే అసహ్యం కలిగేది. గాయాలు తిరిగి రేగాయి. అతనిలోని రాక్షసుడు నిద్ర లేచాడు. తట్టుకోలేని ఉన్మాదంతో ఊళ్లోనే ఒక గది అద్దెకు తీసుకొని హత్యలకు పథకాలు రూపొందించాడు.

ఆ రోజు... ఆటలాడి ఇంటికొస్తున్న తన పిల్లల్ని ముందే కారెక్కించుకుని తన 'యమనివాసానికి' తీసుకెళ్లి నానాహింసలూ పెట్టి చంపాడు. డాడీ తమతో ఆట ఆడుతున్నాడనే భ్రాంతిలోనే పిల్లలిద్దరూ హతమైపోయారు. అతడి కసి తీరలేదు. "ఇంకా ఇంకా చావాలి! ప్రేమ అని చెప్పేవాళ్లంతా ఏడవాలి! ఘోరంగా ఏడవాలి!" అందుకే అందిన పిల్లల్ని కిడ్నాప్ చేసి పక్క ద్వీపాలకు తరలించి తన ఆటవస్తువులతో ఆడి ఆడి వాళ్లను కడతేర్చాడు. పెనుగులాటలో రాణి చేతిలోనే కనుక కృష్ణ కాలర్ పిన్ దొరక్కపోతే అతను మరెన్ని హత్యలు చేసేవాడో!? ప్రేమ మనుషుల్ని బ్రతికిస్తుందో లేదో కానీ, వికటిస్తే మాత్రం విస్ఫోటిస్తుంది, దయాకృష్ణ అంత దారుణంగా...!!!

●

## పాకిస్తాన్‌లో పాడనందట!

'ఇండియన్ నైటింగేల్'గా పేరుపొందిన ప్రసిద్ధగాయని లతామంగేష్కర్, పాకిస్తాన్‌లో అలనాటి మధురగాయని నూర్జహాన్ తొలివర్ధంతికి పాడమని అడిగితే వీల్లేదందని చాలామంది చెప్పుకున్నారు. ఇంతకూ ఏమిటి సంగతని ఆరా తీస్తే, లతామంగేష్కర్ మేనల్లుడు యోగేశ్, "లతాజీ సోదరుడు హృదయనాథ్‌తో ఓ ఆల్బమ్ ఇచ్చాక యుకెలో ప్రోగ్రాములున్నాయని వెళ్లారు. ఎవరో కొందరు పాకిస్తాన్‌లో పాడమని తనను కోరారనే విషయాన్ని ఆమెకు తెలియజేస్తే తనకు వీలుకాదన్నారు, బిజీ షెడ్యూలింగులవల్ల. అంతే కానీ నూర్జహాన్ వంటి గాయనికి వీరాభిమాని అయిన లతాజీ పాడనంటారా? ఇదంతా వట్టిదే!" అని కొట్టిపారేశాట్ట. నిప్పు లేందే పొగ రాదు!

ఎస్.





## లైటుంటే కళ్లకు నష్టం!

పిల్లలకు నిద్ర రాకముందే బలవంతంగా పడుకోబెట్టేస్తుంటారు చాలామంది తల్లిదండ్రులు. పైగా పడగ్గదిలో లైట్లేసి వుంచి పడుకోమంటారు. ఇలా చేయటం వల్ల పెద్దయ్యాక వారికి దృష్టిలోపం ఏర్పడుతుందని కంటివైద్యనిపుణులు అంటున్నారు. మయోపియా, గ్లకోమా, ఒకోసారి గుడ్డితనం కూడా రావచ్చుట! మయోపియా కనుక వస్తే కంటి ముందుండే వస్తువులను ప్రతిబింబించాల్సిన రెటినా పరిమాణం పెరిగిపోతుందనీ అంటున్నారు.

కోళ్ల మీద పరిశోధనలు చేసినవారు, కోడిపిల్లలను కూడా, మామూలు ఎదుగుదల కోసం రోజులో కాసేపు చీకట్లో వుంచుతారని చెబుతున్నారు. వాటికే చీకటి కావలసివుండగా పిల్లల విషయంలో ఎలా? అని పరిశీలించారట. ఒకటి, రెండేళ్లున్న పసిపిల్లలను గమనిస్తే, తొలి సంవత్సరాల్లో కళ్ల ఎదుగుదల చాలా ఎక్కువగా వుంటుందనీ, చాలాకాలం తరువాతే వారికి మయోపియా వుందని గుర్తించలేమనీ వారు చెప్పారు. "పిల్లలు నిద్రపోతున్నప్పుడు లైట్లు వేసివుంచితే, కనురెప్పల సందుల్లోంచి ఆ కాంతి వారి కళ్లలోకి ప్రవేశించి డిస్టర్బ్ చేసితీరుతుంది. రెండేళ్ల వయసులోవున్న పిల్లలకు చీకటంటే భయం వుండదు, కలగదు. కనుక పిల్లలు నిద్రపోయేటప్పుడు ఆ స్థలం తప్పకుండా చీకటిగానే వుండాలి" అంటున్నారు వైద్యనిపుణులు. "మా అమ్మాయి లైటు లేందే నిద్రపోదండీ!" అని గొప్పలు చెప్పుకునే తల్లిదండ్రులూ! మీ పిల్లలకు చక్కని దృష్టిగల కళ్లు కావాలంటే చీకట్లోనే పడుకోబెట్టండి. ఒకవేళ లైటువేసి నిద్రవచ్చినా, నిద్రపట్టాక లైటు తీసేయండి!

ఎస్.